ఓసీపీ -5 ఏరియాలో టీబీజీకేఎస్ నాయకుల ప్రచారం

సింగరేణిని కాపాడింది కేసీఆరే

- టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు కొమురయ్య

గోదావరిఖని, డిసెంబర్ 24: సింగరేణిలో బొగ్గు బ్లాకులు ప్రైవేట్ పరం కాకుండా కాపాడిన ఘనత బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కవితదేనని టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య అన్నారు. గుర్తింపు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జీడీకే ఓసీపీ 5లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. కోల్ఇండియాలో లేని విధంగా కారుణ్య నియామకాలు చేపట్టి మాట నిలుపుకున్నారన్నారు. అలాగే 19, 463 మందికి ఉద్యోగాలు, తెలంగాణ ఇంక్రిమెంట్, గృహ రుణం పది లక్షలపై వడ్డీ చెల్లింపు, ఉచిత కరెంట్, ఏసీ సౌకర్యం, ఉన్నత విద్యకు ఫీజ్ రియంబర్స్‌మెంట్, అబేంద్కర్ జయంతి న సెలవుదినం, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగలకు ఆప్షనల్ సెలవులు, కార్మికుల తల్లిదండ్రులకు ఉచిత కార్పొరేట్ వైద్యం, ఎంఎంసీ 25లక్షలకు పెంపు, క్యాడర్ స్కీమ్ అమలు చేశారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటేసి టీబీజీకేఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు. టీబీజీకేఎస్‌తోనే హక్కులు సాధ్యమవుతాయని చెప్పారు. ఇక్కడ యూనియన్ ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు గండ్ర దామోదర్‌రావు, దేవ వెంకటేశం, నాయకులు వడ్డెపల్లి శంకర్, జాహీద్‌పాషా, పర్లపల్లి రవి, ఎల్ వెంకటేశ్, అప్పాల కృష్ణమూర్తి, శంకర్, చెల్పూరి సతీశ్, నేరెళ్ల సదయ్య, మల్లారెడ్డి, పొలాడి శ్రీనివాసారావు, రోడ్డ సంపత్, చెలుకలపల్లి శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, దొరగాండ్ల మల్లయ్య, వెంకట్‌రెడ్డి, అంజయ్య, మోహన్ రావు, రామ్మూర్తి ఉన్నారు.

కార్మికుల సొంతింటి కల సాకారం చేస్తాం

సెంటినరీకాలనీలో మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకులు

- ఆర్జీ - 3 టీబీజీకేఎస్ నేత గౌతం శంకరయ్య

రామగిరి, డిసెంబర్ 24: గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపిస్తే కార్మికుల సొంతింటి కల సాకారం చేస్తామని ఆర్జీ - 3 యూనియన్ ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య అన్నారు. ఆదివారం రాత్రి సెంటినరీకాలనీలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేంద్రం బొగ్గు గనుల ప్రైవేటీకరణను అడ్డుకున్నామని చెప్పారు. మళ్లీ గెలిపిస్తే డిపెండెంట్ ఉద్యోగాల వయో పరిమితిని 35 సంవత్సరాల నుంచి 40 ఏండ్లకు పెంచుతామని, అలాగే మారు పేర్ల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యను శ్వాశతంగా పరిష్కారించేందుకు కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కవిత కృషితోనే సింగరేణి కార్మికులకు న్యాయం జరిగిందన్నారు. 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటేయాలని కోరారు. సమావేశంలో నాయకులు నాగెల్లి సాంబయ్య, ఇసంపల్లి రమేశ్, పింగిలి సంపత్‌రెడ్డి, సైండ్ల సత్యనారాయణ, దాసరి మల్లేశ్, ఉప్పుల వెంకటేశ్వర్లు, మల్లయ్య పాల్గొన్నారు.

రాజకీయ జోక్యానికి అడ్డుకట్ట వేస్తాం

గోదావరిఖని, డిసెంబర్ 24: ఏఐటీయూసీని గెలిపిస్తే సింగరేణిలో రాజకీయ జోక్యానికి అడ్డుకట్ట వేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసఫ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సతీరామయ్య అన్నారు. ఆదివారం భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడారు. సంస్థ కార్యాకలాపాల్లో పదేండ్లుగా రాజకీయ జోక్యం పెరుగడంతో నీర్వర్యమైందన్నారు. జెన్కో, ట్రాన్స్‌కోలు సింగరేణి బొగ్గును వాడుకొని దాదాపు రూ. 29వేల కోట్లు బకాయి పడ్డాయని తెలిపారు. బకాయిలు ఇప్పించడంలో గత సర్కారు విఫలమైందని ఆరోపించారు. ఇక్కడ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్ ఉన్నారు.

బోసిపోయిన పల్లె ప్రకృతి వనం

పల్లె ప్రకృతి వనం వెలవెల

ఎలిగేడు, డిసెంబర్ 24: గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాల నిర్వహణపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. నిత్యం నీరు పట్టకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. ఎలిగేడులో రూ. 3లక్షలు వెచ్చించి పల్లెప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో తీరొక్క మొక్కలు నాటారు. ప్రజలు సేద తీరేందుకు బెంచీలు ఏర్పాటు చేశారు. మొక్కలకు నీరుపట్టేందుకు బోరువేశారు. లోతు తక్కువగా వేయడంతో నీరు రావడంలేదు. దీంతో మొక్కలకు నీరందక ఎండిపోతున్నాయి. శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో సేదతీరేందుకు ప్రజలు రావడంలేదు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పల్లెప్రకృతివనం నిర్వహణపై దృష్టిపెట్టాలని కోరుతున్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

మంథని, డిసెంబర్ 24: క్రిస్మస్ వేడుకలను జరుపుకునేందుకు మంథని డివిజన్ పరిధిలోని క్రైస్తవులు సిద్ధమయ్యారు. మంథని డివిజన్ కేంద్రంలోని సీయోను చర్చి, ఆర్‌సీఎం, బేతేలు ప్రార్థన మందిరం, గ్లోరియన్ ప్రార్థన మందిరం చర్చిలతో పాటు ఆయా మండలాల్లోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ ట్రీలు, నక్షత్రాలు ఏర్పాటు చేయడంతో చూపరులను ఆకట్టు కుంటున్నాయి.

నిత్యవసర వస్తువుల పంపిణీ

మంథనిలోని సీయోను చర్చిలో పేద పాస్టర్ల కు అనురాగ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా కోశాధికారి అంకరి కుమార్, పాస్టర్లు అజ్మీరా దయరాజు, మంథని మార్క్, కలవల సామెలు, కాంపెల్లి దాసు, జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా గోపగోని శిరీష తండ్రి: రాజేశం W/o. బోడిపెల్లి సంతోష్ R/o. పెగడపల్లి కరీంనగర్ గారు పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ లో సర్వేనెం. 962 విస్తీర్ణం: 363 చ.గ.లను అనంతుల తిరుపతి S/o. యాదగిరి R/o. సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా గారి నుండి ఖరీదు చేయుటకు లోను నిమిత్తము TATA CAPITAL HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ అనంతుల తిరుపతి గారు ఇట్టి ప్లాటును మంద శ్రీనివాస్ తండ్రి: రాజయ్య గారి నుండి రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 3404/2017 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్ సేల్‌డీడ్ నెం. 287/1980 పోయినదని అనంతుల తిరుపతి గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంటు పైన గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో TATA CAPITAL HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ : 9666077777, 9141499999

రాష్ట్రస్థాయి పోటీలకు అల్ఫోర్స్ స్టూడెంట్స్

విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి

సుల్తానాబాద్, డిసెంబర్ 24: పట్టణంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన ఎస్జీఎఫ్ అండర్-14 బాలికల విభాగంలో బిరుదు మనస్వి, వైసిక, ప్రణవి, ప్రియాన్షు, సహస్రశ్రీ, బాలుర విభాగంలో వినిష్‌రావు, శశిధర్, భరద్వాజ్, కృష్ణ చైతన్య సత్తాచాటారు. వీరిని ఆదివారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అల్ఫోర్స్ చైర్మన్ వీ నరేందర్‌రెడ్డి అభినందించారు. వీరు ఇదే స్ఫూర్తితో తొర్రూలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

యాసంగికి నీరు విడుదల చేయాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు

పెద్దపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ రమణారావు

పెద్దపల్లి, డిసెంబర్24: యాసంగి పంటకు సాగు నీరు విడుదల చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నీటి పారుదల శాఖ అధికారులకు సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నీటి సరఫ రాపై ఈఎన్సీ వెంకటేశ్వర్లు, ఎస్ఈ సత్యరాజ్ చంద్రతో సమీక్షించారు. గతంలో యాసంగి పంటకు ఎస్సారెస్పీ డీ -83, డీ -86 కాలువల ద్వారా వారబంధి పద్ధతి ద్వారా సాగు నీరు అందించామని, నేటి నుంచి సాగు నీటి సరఫరా చేస్తామని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మాదిరిగా ఉన్న 8 రోజులు కాకుండా నేటి నుంచి మొదటి విడుత 12 రోజులు నీటిని సరఫరా చేయాలని కోరారు. ఎస్సారెస్పీ చివరి ఆయకట్టుకు సాగు నీరందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడ నాయకులు గోపగాని సారయ్య గౌడ్, అంతటి అన్నయ్య గౌడ్, ఎండీ కలీం, ఎంపీ సజ్జు, ఆంజనేయ రావు, గుజ్జుల కుమార్ పాల్గొన్నారు.

నిరుపేద ముస్లింలకు దుప్పట్ల పంపిణీ

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 24: నిరుపేద ముస్లింలకు దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ వితరణ చేసిన దుప్పట్లను ఆదివారం పట్టణంలోని మూన్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే విజయ రమణారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మానవ సేవయే-మాధవ సేవ' నినాదం స్ఫూర్తితో దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ నిరుపేదలకు అన్నదానం, నిత్యావసర సరుకుల వితరణ లాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఇక్కడ సొసైటీ అధ్యక్షుడు మహమ్మద్ సయ్యద్, సభ్యులు అయాజ్, అయ్యాన్ అదిల్, జమీర్, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, తూముల సుభాష్‌రావు, తాడురి పష్పక ళ-శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు ఇండ్లు మంజూరు చేస్తా

నిరుపేద ఆర్యవైశ్యులకు ఇండ్లు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు. ఆదివారం ఆర్యవైశ్య భవన్‌లో ఎమ్మెల్యే విజయరమణారావును ఆర్యవైశ్యులు పూల మాలలు, శాలువాలతో ఆత్మీయ సన్మానాం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ ఫీజుల తగ్గింపునకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఇందులో మినుపాల ప్రకాశ్‌రావు, అంతటి అన్నయ్య గౌడ్, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, పైడ పద్మ-రవి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కోలూటి రమేశ్, పట్టణ అధ్యక్షుడు మంచాల వరప్రసాద్, సీనియర్ నాయకులు నార్ల నాగభూషణం, వెంటనారారయణ, కొరువెల్లి రాజేందర్, నగునూరి శ్రీకాంత్,పెద్ది వెంకటేశ్, కాసంగొట్టు వినయ్, కృష్ణమూర్తి, అపర్ణ,మంచాల జ్యోతి, కళావతి, స్రవంతి, పాల్గొన్నారు.

'ఖని' అమ్మాయికి సెన్సార్ బోర్డులో అవకాశం

హరిప్రియ

గోదావరిఖని/ కోల్‌సిటీ, డిసెంబర్ 24: గోదావరిఖని హనుమాన్ నగర్‌కు చెందిన నాయిని హరిప్రియను సెన్సార్ బోర్డు సభ్యురాలిగా ఎంపిక చేశారు. ఆదివారం కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హరిప్రియ హైదరా బాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో జర్నలిజం లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. హరిప్రియ ఎంపికపై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు నాయిని మధునయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తగరం శంకర్ జిల్లా అధ్యక్షులు ఏ.రవీందర్‌రెడ్డి, సిరిమల్ల మధు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా పర్వతాల మల్లన్న బోనాలు

ధర్మారం,డిసెంబర్24: ధర్మారంలోని మల్లన్న గుట్టపై ఆదివారం నుంచి పర్వాతాల మల్లన్న (మల్లికార్జున స్వామి) దేవుడి బోనాలు, పట్నాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 18 నుంచి గుట్ట ఉన్న మల్లన్న దేవుడి గుడి వద్ద పెద్ద బోనం సమర్పణ, స్వామి వారి కల్యాణంతో దండి (షష్టి)వారాలు మొదలయ్యాయి. ఈ రోజు తొలి ఆదివారం బోనాలు, పట్నాలు వేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. గుట్టపైకి వెళ్లి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

నూతన కార్యవర్గం

జూలపల్లి, డిసెంబర్ 24: వడ్కాపూర్‌లో ఆదివారం శాలివాహన (కుమ్మరి) సంఘం గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. గ్రామాధ్యక్షుడిగా అరికోల్ల మల్లేశం, ఉపాధ్యక్షుడిగా కోరెపు సంపత్, కోశాధికారిగా శనిగరపు రాజు ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. ముఖ్య సలహాదారులుగా అరికోల్ల కొమురయ్య, కోరెపు ఓదెలును నియమించుకున్నారు.

ఆకుల భూమయ్య వర్ధంతి

జూలపల్లి, డిసెంబర్ 24 : కాచాపూర్‌లో ఆదివారం టీపీఎఫ్ వ్యవస్థాపకుడు ఆకుల భూమయ్య పదో వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇక్కడ సర్పంచ్ బంటు ఎల్లయ్య, ధూళికట్ట సింగిల్ విండో మాజీ చైర్మన్ గండు సంజీవ్, మాజీ సర్పంచులు అడప లక్ష్మణ్, ఆకుల రాజయ్య, నాయకులు వీరగోని పెంటయ్య, జీవన్, చారి, రాజమల్లు పాల్గొన్నారు.

జాతరను జయప్రదం చేయండి

మంథని, డిసెంబర్ 24: ఏటా డిసెంబర్ 25న మహారాష్ట్రలోని సిరోంచలో నిర్వహించే పూలే, సాహూ, బుద్ధుడి, అంబేద్కర్ మహనీయుల జాతరను జయప్రదం చేయాలని సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కొటారి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అంబేద్కర్ వారసులు ఈ జాతర నిర్వహిస్తారని పేర్కొన్నారు.

కాంగ్రెస్ నమ్మించి మోసం చేసింది

గోదావరిఖని, డిసెంబర్ 24: గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ సింగరేణిలో జరిగే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీకి మద్దతు ఇస్తామని చెప్పి ఇప్పుడు బరిలో నిలిచి మోసం చేసిందని ఏఐటీయూసీ సింగరేణి విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆదివారం ఖని భాస్కర్‌రావు భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరిని గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎండగట్టాలని యూనియన్ నేతలకు సూచించారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఏఐటీయూసీని గెలిపించాలని కోరారు.

నేషనల్ లెవల్ చెస్ పోటీలకు అక్కాతమ్ముళ్ల ఎంపిక

ఎలిగేడు, డిసెంబర్ 24: ఎస్జీఎఫ్ జాతీయస్థాయి చెస్ పోటీలకు ఎలిగేడుకు అక్కాతమ్ముళ్లు ఎంపికయ్యారు. ఎలిగేడుకు చెందిన తాటిపెల్లి సతీశ్‌బాబు-జ్యోతి దంపతుల కూతురు, కొడుకు వినీల, ఆకాశ్‌కు చిన్నప్పటి నుంచి చెస్ అంటే మక్కువ ఎక్కువ. వీరు హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో ఈ నెల 15, 16 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో అండర్-19లో వినీల, అండర్-14లో విశాల్ సత్తాచాటి నేషనల్ లెవల్ పోటీలకు సెలక్ట్ అయ్యారు. వీరు ఈ నెల 26 నుంచి 30 వరకు తమిళనాడు రాష్ట్రం వేలూరులో జరిగే ఎస్జీఎఫ్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారు. వినీల కరీంగనర్‌లోని అల్ఫోర్స్ కాలేజీలో ఇంటర్ సెంకడియర్, విశాల్ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ స్కూళ్లో తొమ్మిదో తరగతి చదువుతున్నారు. వీరి తండ్రి సతీశ్‌బాబు కరీంనగర్‌లో ఓ చిరువ్యాపారం చేస్తుండగా తల్లి జ్యోతి అంగన్‌వాడీ టీచర్. తమ పిల్లలు చెస్‌లో జాతీయస్థాయికి ఎంపికకావడంపై సంతోషం వ్యక్తం చేశారు. కాగా ఆదివారం వినీల, విశాల్‌లను ఎలిగేడు పాఠశాల ఉపాధ్యాయులు, ఎంపీపీ వీపీ బుర్ర వీరస్వామిగౌడ్, గ్రామ ప్రముఖులు అభినందించారు.

సీఎం రివ్యూ మీటింగ్‌లో అదనపు కలెక్టర్, సీపీ

పెద్దపల్లి, (నమస్తేతెలంగాణ): హైదరాబాద్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, రామగుండం సీపీ రెమా రాజేశ్వరి హాజరయ్యారు.

సుల్తానాబాద్ రూరల్ : సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

బాల్యమిత్రుల ఔదార్యం

సుల్తానాబాద్‌రూరల్, డిసెంబర్24: తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుడు గుండెపోటుతో మరణించగా, బాధిత కుటుంబానికి స్నేహితులు అండగా నిలిచారు. మంచరామి గ్రామానికి చెందిన బూత్కూరి శ్రీనివాస్ పదకొండు రోజుల క్రితం హఠాన్మరణం చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో కనుకుల హర్షస్కూల్‌లో పదోతరగతి2001-02 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదుకోవాలని నిశ్చయించుకున్నారు. తలాకొంత రూ. 60వేలు పోగు చేసి శ్రీనివాస్ కూతురి పేరిట పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. ఆదివారం దశదిన కర్మ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబీలకు అందజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రామగిరి, డిసెంబర్ 24: కల్వచర్లకు చెందిన లక్ష్మి అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఆదివారం బాధిత కుటుంబానికి రామగిరి సేవా సమితి సభ్యులు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణా రెడ్డి, సేవా సమితి బాధ్యులు ఆసం రాజు, మంథని రవీందర్, ఆసం మల్లేష్, సందీప్, ఆసం అజయ్, ఆసం రమేశ్, సాయితేజ, యాట ప్రకాశ్, యాట అనిల్, సుద్దాల శేఖర్ ఉన్నారు.

ఆవిర్భావ వేడుకల్లో చంద్రపాల్‌కు సన్మానం

కామెడీ స్కిట్ ప్రదర్శిస్తున్న కార్మికుడు చంద్రపాల్

రామగిరి, డిసెంబర్ 24: సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సెంటినరీకాలనీలోని రాణీ రుద్రమదేవి స్టేడియంలో శనివారం రాత్రి వరకు నిర్వహించిన వేడుకల్లో ఓసీపీ-1 ఈపీ ఆపరేటర్ చంద్రపాల్‌ను ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. కోలిండియా స్థాయి పోటీల్లో హాస్య కళాకారుడిగా పలు బహుమతులు సాధించిన చంద్రపాల్ రానున్న మే నెలలో ఉద్యోగ విరమణ పొందనున్నారు. కాగా, చంద్రపాల్ బృందం ప్రదర్శించిన బ్యాంక్ లోన్ కామెడీ స్కిట్ అలరించింది. కార్యక్రమంలో అధికారులు రాధాకృష్ణ, రాజేందర్, రవీందర్ రెడ్డితో పాటు అధికారులు మారుతి, శ్రీహరి, సునీల్, రాజేశం, మతిన్ సమన్వయకర్తలు రమేశ్, లక్ష్మణ్, రాయమల్లు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ సైన్స్ వర్క్‌షాప్‌నకు ధర్మారం మోడల్ స్కూల్ టీచర్

శివకృష్ణ

ధర్మారం,డిసెంబర్24: భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్(ఐఐఎస్ఎఫ్-2023) లో నిర్వహించే 'నేషనల్ సైన్స్ టీచర్స్ వర్క్ షాప్' కు పెద్దపల్లి జిల్లా ధర్మారం తెలంగాణ మోడల్ స్కూల్‌లో పని చేస్తున్న పీజీటీ (జువాలజీ) ఉపాధ్యాయుడు సీ శివకృష్ణకు ఆహ్వానం లభించింది. ఆదివారం ఆయన విలేకరులకు తెలిపాడు. కాగా, శివక్రిష్ణ విద్యార్థులకు సైన్స్‌లో వినూత్నంగా బోధన చేయడం, పరిశోధన వైపు మళ్లించేందుకు చేసిన కృషిని గుర్తించి ఈ సదస్సుకు ఎంపిక చేశారు. అతడు హర్యానాలోని ఫరీదాబాద్‌లో జనవరి 17 నుంచి 20 వరకు నిర్వహించనున్న నేషనల్ సైన్స్ టీచర్స్ వర్క్‌షాప్‌లో పాల్గొంటారు. ప్రతిష్టాత్మక సైన్స్ సదస్సులో పాల్గొనే అవకాశం దక్కించుకున్న శివక్రిష్ణ ను తోటి ఉపాధ్యాయులు,అధ్యాపకులు అభినందించారు.

యజ్ఞహోమాలు..కుంకుమ పూజలు

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్24: గంగారంలో నిర్మిం చిన గరుడాంజనేయస్వామి ఆలయంలో నాగదేవతా ధ్వజస్తంభ శిఖర ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా ఆదివారం పలువురు దంపతులు యజ్ఞహోమాలు చేశారు. మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. సోమవారం విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందని అర్చకులు తెలి పారు. ఇక్కడ జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచ్ కొనకటి మల్లారెడ్డి, ఎంపీటీసీ కదురు మానస సతీశ్, ఉప సర్పంచ్ మేడి తిరుపతి, మాజీ సర్పంచ్ ఈద సత్య నారాయణరెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పోటీలు

జ్యోతినగర్, డిసెంబర్ 24: క్రిస్మస్ సందర్భంగా సీఎం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెర్క సంతోష్ ఆదివారం రామగుండంలోని ఆయోధ్య నగర్‌లో విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించారు. 50మంది విద్యార్థులు హాజరయ్యారు. త్వరలోనే విజేతలను ప్రకటించి బహుమతులు అందజేస్తామని సంతోష్ పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా మల్లేశం హాజరుకాగా విజ్ఞేశ్, గోపాల్, అత్తర్, కిరణ్ ఉన్నారు.